ఆకాశవాణి : : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 18-09-2024 మధ్యాహ్నం 1-10 గంటలు

ముఖ్యాంశాలు

1) రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి.... పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూపొందించిన నూతన పారిశ్రామిక విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఆవిష్కరిస్తారు.

2) సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీ లో శిక్షణ పూర్తి చేసుకున్న 76 వ బ్యాచ్ రెగ్యులర్ బ్యాచ్ పాసింగ్ అవుట్ పెరేడ్ ఎల్లుండి జరగనుంది.

3)రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి గత ప్రభుత్వ అప్పులపై వడ్డీని తగ్గించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని సాగునీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

4) హైదరాబాద్ లో గణేష్ నిమజ్జనం రెండో రోజు ప్రశాంతంగా కొనసాగుతోంది.

1-05

**REVANTH REDDY NEW INDUSTRIAL POLICY**

రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూపొందించిన నూతన MSME పరిశ్రమ మధ్య తరహా పాలసీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఆవిష్కరిస్తారు. చిన్నపరిశ్రమలుస్థాపించాలనుకునేవారు భూమిని కొనకుండా

వారికి భూమిని లీజుకు ఇచ్చే విధానాన్ని ఈ నూతన MSME పాలసీలో రూపొందించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించే వారికి పక్కా భవనాలను కూడా లీజు పద్ధతిలో ఇవ్వాలని... నూతన విధానంలో రూపొందించారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ భవనాలను పరిశ్రమలకు అనువుగా నిర్మిస్తారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేకంగా ఒక మహిళా పారిశ్రామికవాడను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో ఎంఎస్ఎంఈలను స్థాపించడానికి వచ్చే మహిళలను ప్రోత్సహించేలా ఈ పాలసీని రూపొందించినట్లు తెలుస్తోంది.

DESK
11-AM

**NATIONAL POLICE ACADEMY**

సర్దార్ వల్లభ భాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీ లో శిక్షణ పూర్తి చేసుకున్న 76 వ బ్యాచ్ రెగ్యులర్ బ్యాచ్ పాసింగ్ అవుట్ పెరేడ్ ఈనెల 20న జరుగుతుందని నేషనల్ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అమిత్ గార్గ్ చెప్పారు. ఈ పాసింగ్ అవుట్ పేరేడ్ ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమీక్షిస్తారని ఈ రోజు హైదరాబాద్ లో జ రిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 54 మంది మహిళలు, 134 మంది IPS అధికారులు, 19 మంది విదేశాల అధికారులు ఈ శిక్షణ పూర్తి చేసుకున్నారని ఆయన చెప్పారు. శిక్షణ కాలంలో ఈ సారి కొత్త నేర చట్టాలపై పూర్తి అవగాహన కల్పించినట్లు చెప్పిన

డైరెక్టర్, డ్రోన్ పరిజ్ఞానం, డ్రగ్ ట్రాఫికింగ్, క్రిప్టో కరెన్సీ, సైబర్ క్రైం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. తెలంగాణ ప్రత్యేక పోలీసు గ్రేహౌండ్స్ తో ప్రొబేషనర్లను కొంతకాలం అటాచ్ చేసినట్లు పేర్కొన్న NPA డైరెక్టర్ భారత సైన్యం, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో CRPF తో కూడా ప్రత్యేక శిక్షణ అందించినట్లు వివరించారు. ------ MSL 12-33 NOON

**UTTAM KUMAR REDDY ON IRRIGATION**

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి గత ప్రభుత్వం చేసిన అప్పులపై విధించిన వడ్డీని పూర్తిగా లేదా పాక్షికంగా తగ్గించేలా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం ఒప్పించాలని ఇరిగేషన్ శాఖా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో నిన్న జరిగిన 8వ భారత జల వారోత్సవ సదస్సులో ఆయన పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి ప్రాధాన్యత ఇస్తోందని .....ఏటా 6 లక్షల ఎకరాల మేర కొత్త ఆయకట్టును సృష్టించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కృషికి తోడుగా కేంద్రం నుంచి కూడా సహకారం కావాలని..... అవకాశం ఉంటే మొత్తంగా ఈ అప్పులను క్లియర్ చేయాలని, లేదా పాక్షికంగా నైనా మాఫీ చేసేందుకు సహకరించాలని ఆయన కోరారు.------------ DESK 11-36 AM

**JOOPALLY AT MBNR**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి అందించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆయన నిన్న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ..... మండల, గ్రామస్థాయిలో ప్రజల సమస్యలకు అధికారులు వెంటనే స్పందించాలని, భూములకు సంబంధించిన సమస్యలపై ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గం....పెంట్లవెల్లి మండలం జటప్రోల్ గ్రామంలో 80 కోట్ల రూపాయల తో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నెలకొల్పనున్నట్లు మంత్రి తెలిపారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యం కల్పించడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమన్నారు. జటప్రోలు గ్రామంలో స్కూల్ ఏర్పాటుకు కావాల్సిన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తో కలిసి మంత్రి నిన్న పరిశీలించారు.

DESK
11-00AM

**CONGRESS DHARNA**

కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహా రెడ్డి అధ్యక్షతన మీర్ పేట్ క్రాస్ రోడ్డు వద్ద బీజేపీ నాయకుల దిష్టి బొమ్మను దహనం చేశారు. గాంధీ భవన్ వద్ద పార్టీ శాసన సభ్యులు దానం నాగేందర్, సీనియర్ నాయకులు వీ హనుమంతరావు, రోహిన్ రెడ్డి ఇతరనాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ----------

NE/SDP 12-50

**MNCL ANGANWDI COLLECTOR**

అంగన్వాడీల ద్వారా పిల్లల సంక్షేమం కోసం సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్ లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణి ఇతర అధికారులతో ఆయన ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు పోషణ్ అభియాన్ పథకం క్రింద మంచి ఆహారం అందించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. PTC MNCL 12-25 NOON

**SINGARENI LABOR DIED**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా సింగరేణి గని కళ్యాణ్ ఖని-5 లో ఈ ఉదయం గని కార్మికుడు ప్రమాద వశాత్తు మరణించాడు. KK-5 గనిలో కోల్ కట్టర్ గా పనిచేసే లక్ష్మణ్ విధులు ముగించుకొని మెయిన్ రైడింగ్లో పైకి వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. అది గమనించిన తోటి కార్మికులు క్షతగాత్రుడిని పైకి తీసుకొచ్చే చూసే సరికి అతడు మృతి చెందినట్లు గమనించారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుడు లక్ష్మణ్ మృతిని గని ప్రమాదంగానే గుర్తించి అన్ని ప్రయోజనాలు ఇవ్వాలని CITU నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

PTC MNCL 1-00 పీ ఎం

**MNCL SINGARENI OC VISIT**

కాగా, మంచిర్యాల జిల్లా మందమరి ఏరియా కళ్యాణఖని ఓపెన్ కాస్ట్ గనిని సింగరేణి డైరెక్టర్ జి. వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు, మందమర్రి బొగ్గు గని జీఎం దేవేందర్ తో కలిసి పని స్థలాలను పరిశీలించారు.. ఉత్పత్తి ఉత్పాదకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.. కార్మికులు పని ప్రదేశాలలో సరైన రక్షణ చర్యలు చేపట్టాలని సిబ్బంది ని ఆదేశించారు.

PTC MNCL 12- NOON

**ADD NIMAJJANM**

హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద వినాయక నిమజ్జన ప్రక్రియ రెండో రోజు కూడా కొనసాగుతుంది. ఖైరతాబాద్, లక్డీకాపూల్, లోయర్ ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ క్రమంలో ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లిస్తున్నారు. ఈరోజు పనిదినం కావడంతో ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులకు, ఇతరులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని డీజీపీ జితేందర్ ఇప్పటికే పోలీసులను ఆదేశించారు. కాగా..... గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కూడ గణేష్ నిమజ్జన కార్యక్రమం సాఫీగా కొనసాగుతోందని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 71 ప్రాంతాలలో నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.

DESK 11 AM

**CV ANAND ON NIMAJJANAM**

గణేశ్ నిమజ్జనం త్వరగా పూర్తిచేసేందుకు 25 వేల మందికి పైగా సిబ్బంది నిర్విరామంగా కృషి చేశారని హైదరాబాద్ పోలీసు కమీషనర్ సీవీ ఆనంద్ అన్నారు. సిబ్బంది షిఫ్టుల్లో పనిచేసి గణేష్ నిమజ్జనం కార్యక్రమం విజయవంతం చేస్తున్నారని చెప్పారు. గతేడాదితో పోలిస్తే ఈసారి పరిస్థితి మరింత మెరుగ్గా ఉందని ఆయన అన్నారు. ఈ మధ్యాహ్నానికి పూర్తి స్థాయిలో నిమజ్జనంపూర్తవుతుందని ఆయన అన్నారు. -----------DESK 11-05 AM

**MLG SCHEDULE VOICE BYTE**

సంపూర్ణత అభియాన్ లో భాగంగా ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో ప్రతి గర్భవతికి ఒక పూట సంపూర్ణ భోజనం తో పాటు పోషక విలువలతో కూడిన పోషకాహారాన్ని కూడా అందిస్తున్నట్లు ఏటూరు నాగారం సిడిపిఓ ప్రేమలత ఆకాశవాణి ప్రతినిధి సౌమ్య కు తెలిపారు.

వాయిస్ బైట్

PTC HNK 11-55 PM

**WEATHER**

రాగల వారం రోజుల్లో రాష్ట్రంలో తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. శని వారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని.....
ఆదివారం ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలలో కూడా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు

కురుస్తాయని ఆయా జిల్లాలలకు ఎల్లో ఎలర్ట్ జారీ చేసింది. -------------
IMD PN 11-20 AM

**SUPREME COURT ON DEMOLITIONS**

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను కూల్చివేస్తుండటంపై సుప్రీంకోర్టు అభ్యంతరం తెలిపింది. ఆక్రమణల తొలగింపు పేరుతో జరుగుతున్న కూల్చివేతలను అక్టోబర్ 1 వ తేదీ వరకు ఆపాలని అన్ని రాష్ట ప్రభుత్వాలను ఆదేశించింది. నిందితుల ఆస్తులతో సహా ఎటువంటి ఆస్తినీ తన అనుమతి లేకుండా కూల్చవద్దని స్పష్టం చేసింది. చట్టవిరుద్ధంగా కనీసం ఒక ఇంటిని కూల్చివేయడమైనా అది రాజ్యాంగ ఆత్మ, లక్షణాలకు వ్యతిరేకమని సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. అయితే, రోడ్లు, ఫుట్‌పాత్‌లు, రైల్వే లైన్లు, చెరువులు వంటి బహిరంగ ప్రదేశాల్లోని అనధికారిక నిర్మాణాలకు ఈ ఆదేశాలు వర్తించబోవని సుప్రీం కోర్టు తెలిపింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం ఈ ఆదేశాలను ఇచ్చింది.
DESK 11-45 AM

**RJ SRCL MINORITIES TRAINING**

మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొ రేషన్ సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన మైనార్టీలకు వివిధ రంగాల్లో వృత్తి శిక్షణ కోర్సులు నిర్వహించనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా, మైనార్టీ సంక్షేమ అధికారి రాధాబాయి తెలిపారు. ఉపాధి కల్పించే పలు రంగాల్లో శిక్షణ ఇచ్చే సంస్థలను శిక్షణా భాగస్వాములుగా నియమించాలని సంస్థ నిర్ణ యించిందని.... ఈ మేరకు ప్రభుత్వ, ప్రైవేట్ వృత్తి శిక్షణ సంస్థలనుంచి

దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సంస్థలు జాతీయ నైపుణ్య శిక్షణాభివృద్ధి సంస్థ, టాస్క్, ఈజీఎంఎం, మెప్మా గుర్తింపు పొంది ఉండాలన్నారు. స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లేదా డిపార్ట్మెం ట్ ఆఫ్ ఎంప్లాయ్మెంట్, ట్రెనింగ్తో గుర్తింపు పొంది ఉండాలని రాధాభాయి తెలిపారు.

PTC RJSRCL 12-15 NOON

**SPECIAL TRAINS**

రానున్న దసరా, దీపావళి, చట్ పండుగల సందర్భంగా దేశం లోని వివిధ ప్రాంతాలకు వెళ్లి వచ్చేందుకు వేర్వేరు ప్రాంతాల నుంచి 48 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నాందేడ్ పన్వెల్ మధ్య కొచువెలి నిజాముద్దీన్ మధ్య పూణె కరీంనగర్ ల మధ్య ఈ ప్రత్యేక రైళ్లను అక్టోబర్21నుంచి నవంబర్ 27వరకు నడపనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

DESK (11-00AM)

**CEE TET EXAM**

ఉపాధ్యాయ, ఉద్యోగార్థులకు నిర్వహించే సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ - సీ టెట్ - నోటిఫికేషన్ విడుదలైంది. డిసెంబర్ 1వ తేదీ ఉదయం పేపర్ -2, మధ్యాహ్నం పేపర్ -1 పరీక్షను నిర్వహించనున్నట్టు C B S E ప్రకటించింది. దరఖాస్తులు అధికంగా వస్తే నవంబర్ 30న సైతం పరీక్షను నిర్వహిస్తామని వెల్లడించింది. వరంగల్, హైదరాబాద్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. దరఖాస్తుల స్వీకరణ కు అక్టోబర్ 16వరకు గడువు ఉందని సీబీఎస్ ప్రకటించింది.

DESK   11-00 AM

**LLM WEB  OPTIONS**

L L M కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న  P G - L  సెట్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈ నెల 26, 27 తేదీల్లో ఉంటుందని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి. రమేశ్ బాబు తెలిపారు. ఈ నెల 24 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉందని  ఆయన చెప్పారు. ఈనెల 30 న ఫస్ట్ ఫేజ్ సీట్ల అలాట్ మెంట్ ఉంటుందని వెల్లడించారు. సీట్లు పొందిన అభ్యర్థులు అక్టోబర్ 5 వరకూ కాలేజీల్లో రిపోర్టు చేయాలని కన్వీనర్ సూచించారు.

DESK  (11 AM )